# వీధిదీపాలకైనా నోచుకోని సమితి కేంద్రం-వెంకటాచలం

సాక్షాత్తూ ఆ ఏడుకొండలవాడి పేరు పెట్టుకుంది వెంకటాచలం. అతే యేంటి పెదుగొప్ప ఊరనిట్ల. ట్రంకురోడ్డుమీద వెళ్తే చిన్నగా దర్శనంగా కనిపిస్తుంది. రోడ్డుప్రక్కనే పోలీసుస్టేషన్, సమితి కార్యాలయం, బ్యాంకు ఇలాగా బోర్డు కార్యక్రమ వగైరాలతో దర్జాగా కనిపిస్తుంది. లోపలికివెళ్ళి చూస్తే, పైన పటారం లోన లొటారం అని తేలిపోతుంది.

వెంకటాచలం సమితికేంద్రం సమితి. ఆఫీసులు, కనపూరు కాల్వకు సంబంధించిన ఆ తీసిర్ద కదితరం ఆఫీసులు, ఇళ్ళు ఆటవీశాఖ వగైరాలున్నాయి. పైగా కనుమూరు యాత్రికులకు అడిసూదలి. ఎప్పుడూ వచ్చేపోయే జనంతో రద్దీగా రామంగానదిగా ఉంటుంది.

ఉండడానికేం, అన్నీ ఉన్నాయి. అన్నిటితోపాటు అల్లనినోట్లో కరువూడా ఉంది. కాకపోతే జిల్లాలో చెప్పుకోదగిన గ్రామాలలో ఒకటైనా ఉండి. రాజకీయ ప్రాధాన్యం, పరిపాలనా ప్రాముఖ్యం కల్గి వుండీ వెంకటాచలం దిక్కులేని దివాణంగా ఉండంటే, అది ఎవరికి సిగ్గు చేటు? మంత్రులు, ముఖ్యమంత్రులు, మహామహా మంత్రులు ఎందరెందరో వస్తుంటారు. అందరినీ రోడ్డుపక్కన సమితి ఆవరణలో ఆర్భాటకరంగా ఆర్బాటంగా స్వాగతిస్తారు. విద్యుద్దీప తోరణాలతో ఆర్భాట ఆట్టహాసంతో అదర గొట్టేస్తారు. కానీ ఆ మంత్రులకు తెలియదు వారితోవచ్చే అధికారులకూ తెలియదు—ఆ ఆర్బాటమంతా ఒక్కరోజే పరిమితమని; ఆ తర్వాత వెళ్తే గాంధకార మయమని. వీధి దీపాలకు దిక్కు లేదు ఈ సమితి కేంద్రానికి! ఈ మాటంటే, దీపాలు వెలగడం లేదేమో అనుకొంటారేమో! కాదుకాదు; అసలు దీపాలే లేవు.

జిల్లావార్తలు

కనుమూరు, కనపూరు, చౌటపాలెం, గ్రామాలకు వెంకటాచలం కూడలి. ఈ పరిసరగ్రామాలన్నీ కలిపితే జనాభా హెచ్చుతక్కువ పాతికవేలదాకా వుంటుంది. కాని ఈ ప్రాంతాల్లో ఒక్క హైస్కూలైనా లేదు. పిల్లకాయలు హైస్కూలు చదువుకు వెళ్ళాలంటే, వెంకటాచలానికి 9 మైళ్ళలో వున్న గూడూరుపాలెమైనా పోవాలి, 10 మైళ్ళలో నెల్లూరికన్నా రావాలి, హరిజన గిరిజనాది బలహీనవర్గాలకు అది పెద్ద ఇబ్బంది కాకపోవచ్చు ఈరోజుల్లో అటూ ఇటూ కాని మధ్యతరగతి రైతులు, ఉద్యోగులు తదితరులదే ఆరాటం. వాళ్ళ తమ పిల్లల చదువు నూన్యందమూలేక, సాగించే స్తోమతాలేదు. అసలు జిల్లాలోని ఏ సమితి కేంద్రామ్మయినా ఎత్తుకోండి. హైస్కూలు లేనిదంటూ లేదు — ఒక్క వెంకటాచలం తప్ప వెంకటాచలం స్వతహాగా చిన్న గ్రామమేకావచ్చు, కాని పరిసరగ్రామాలను దృష్టిలో వుంచుకొంటేను, సమితికేంద్రం కనపూరుకాల్వ కేంద్రం కావడంవల్లనూ దాని ప్రాధాన్యం పెరుగుతూంది.

సర్వేపల్లియులు హైస్కూలుకోసం దద్య చేస్తున్నారు. వారికి రెండుమైళ్ళలో ఒక గూడూరుపాలెంలో హైస్కూలుంది. ఇదే తమకూ కావాలని కోరుతున్నారు. అన్ని అర్హతలు, అవసరాలువున్నా, వెంకటాచలానికిమాత్రం హైస్కూలు కావాలనికోరే నాధుడు లేడు; వీధిదీపాలు వేయించమని, రోడ్డు బాగుచేయించమని, మంచినీళ్ళ కల్పించమని, మురికికాల్వల ఏర్పాటుచేయమని ప్రభుత్వాన్ని అడిగే దిక్కులేదు.

వెంకటాచలానికి మరొక అదృష్టం ఉంది. అది ఒకరిద్దరు ఎమ్మెల్యేల ఉండడం. శ్రీ సుబ్బారెడ్డి వెంకటరత్నం నాయుడు నియోజకవర్గం, శ్రీ సి.వి. శేషారెడ్డి స్వస్థలం అది. ఒకరు దీపాలు, మరొకరు హైస్కూలు తెస్తే, వెంకటాచలం ధన్యమైపోతుంది. లేకపోతే ఊపారి ఎవ

—కొరకు 7 వ పేజీ

# ఒంగోలు మునిసిపల్ బడ్జెటు కోటి దాటలేదు!

ఒంగోలు మునిసిపాలిటీ 1979 - 80 సంవత్సరంలో 88 లక్షలా 91 వేల 210 రూపాయల ఖర్చుతో బడ్జెటు రూపొందించారు. ప్రారంభనిల్వ 67 లక్షలా 64 వేల 710 రూపాయలు. రాబడి 79 లక్షలా 21 వేల 960 రూపాయలుంటుందని అంచనా. పోయిన సంవత్సరం కన్నా ఈ ఏడాది రాబడి లక్షా 67 వేల 430 రూపాయలు పెరిగింది. దీంతోపాటు ఖర్చుకూడా 22 లక్షలా 46 వేల రూ 950 లు పెంచారు. క్రితం ఏడాది, రాబడి 77 లక్షలా 64 వేల 490 రూపాయలు, కాగా ఖర్చు 66 లక్షలా 84 వేల 616 రూపాయలు.

ఖర్చుల వద్దకు వస్తే పెద్దమొత్తం రోడ్ల అభివృద్ధికి -10 లక్షలు- కేటాయించారు. పట్టణంలో హరిజన గిరిజనాది బలహీన వర్గాలవారు నివశించే ప్రాంతాలలో రోడ్ల అభివృద్ధికి ఎక్కువ ప్రాధాన్యం ఇస్తామంటూ దీంకై 7 లక్షలకు పైగా కేటాయించారు. ప్రధాన రహదారుల బాగోగులు చూడడానికి రెండులక్షలా 80 వేలు కేటాయించారు. ఈ మొత్తం గుంటల మొహాన పట్టి మెత్తడానికి మాత్రమే సరిపోతుందేమో!

మంచినీళ్ళకు కూడా పదిలక్షలు ప్రత్యేకించారు. ఒంగోలు పట్టణంలో మంచినీటి సమస్య పెద్దగా లేదు. అందువల్ల వేసవి వరకు ఈ పరిలక్షలతో పని పూరకపోవచ్చు.

దయచేసి బకులుకుమాత్రం బడ్జెట్లో మరీ దిగనాస్తిగా-లక్షరూపాయలు కేటాయించారు. ఈ మొత్తంలో ప్రాథమిక

ఒంగోలు వార్తలు

పాఠశాల భవనాలు కట్టారట. ఉన్నత పాఠశాలలకు బడ్జెట్లో కేటాయింపులే లేవు. మన బళ్ళలో సగభాగం పూరి పాకలలో నడుస్తున్నాయి. అరాకొరా మున్సిపల్ భవనాలువున్నా వెలసిపోయిన గోడలతో ఊరిసే కప్పులతో దిగేలుస్తూ వుంటాయి. వర్షాకాలంవస్తే ఒక్కచుక్క నీరు బయటపడదు. వాటికి కేటాయింపులు ఇంత తక్కువగా జరగడం బాగాలేదు.

పట్టణంలో వంతెనలు, కల్వర్టులు నిర్మించడానికి లక్షా 75 వేలు కేటాయించారు. అక్కడక్కడా మురుగుదొడ్లు కట్టడానికి లక్షా 5 వేలు ప్రత్యేకించారు ఇస్తాం

—కొరకు 10 వ పేజీలో


## పెరుగుతున్న ప్రణాళికా పెట్టుబడులు

ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ అంతకంతకూ పటిష్టమవుతోంది. అందుకే ప్రణాళికా పెట్టుబడులు మరింతగా పెరిగాయి.

1974-75 వ సంవత్సరపు వార్షిక పెట్టుబడి రూ. 148 కోట్లుకాగా, 1978-79 సంవత్సరపు వార్షిక పెట్టుబడి రూ. 478 కోట్లు.

ఈ విధాది ప్రణాళికా పెట్టుబడి, ఐదవ ప్రణాళిక మొత్తం పెట్టుబడికి అంటే రూ. 449 కోట్లకు సమానంగావుంది.

ఐదవ ప్రణాళికలో వనరుల సమీకరణ రూ. 250 కోట్లు మేరకు వుండగా, అంచనాకుమించి, రాష్ట్రం రూ. 401 కోట్లుమేరకు వనరులు సమీకరించింది.

అంటే ప్రణాళికా పెట్టుబడులు అధికంగా పెరుగుతున్నాయి.

డైరెక్టర్ జనరల్,

సమాచార, పౌరసంబంధశాఖ, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, హైదరాబాదు.

38/78 79.



## భవన నిర్మాతలు ఎన్నుకునేది



## చార్మినార్

అస్‌బెస్టాస్ సిమెంట్

డోరియా రేకులు

- మన్నికైనవి
- వాతావరణంవలన పెక్కుచెదరనివి
- అగ్నిని నిరోధించగలవి
- చౌక అయినవి

హైదరాబాద్ అస్‌బెస్టాస్

అత్యధికంగా అమ్ముడుపోతున్న, ఎగుమతి చేయబడుతున్న భారతదేశపు అస్‌బెస్టాస్ సిమెంట్ ఉత్పాదనలు

అథరైజ్డ్ స్టాకిస్టులు:

* M/s రావ్ అండ్ కుమార్, 9/238, ట్రంకురోడ్డు, నెల్లూరు.
* M/s సప్తాద్రి ఏజన్సీస్, 608/16, శ్రీనివాస అగ్రహారం, నెల్లూరు
* M/s టంగుటూరి గురవయ్య అండ్ కో, కావలి, నెల్లూరుజిల్లా.
* M/s ఎం. రామకృష్ణారెడ్డి అండ్ కో, గూడ్సు షెడ్ ఎదురుగా, గూడూరు, నెల్లూరుజిల్లా.
* M/s ఎ. వెంకటేశ్వర్లు అండ్ సన్స్, ట్రంకురోడ్డు, నెల్లూరు, ఫోను: 2
* M/s లక్ష్మీ ఐరన్ కో., సంతపేట, నెల్లూరు.
* M/s రహీం టింబర్ డిపో, రైల్వేగేటుదగ్గర, నాయుడు పేట, నెల్లూరుజిల్లా.
* M/s వాకిచర్ల వీరయ్య, సంతపేట, నెల్లూరు.
* M/s దేవిశెట్టి నమ్మాళ్వార్‌శెట్టి, కోవూరు, నెల్లూరుజిల్లా.

## నెల్లూరు నలుచెరగుల్లో
### విలేఖకుడు

### మదర్ తెరెసా

మదర్ తెరెసా 17 తేది రాత్రి వచ్చి, 18 మధ్యాహ్నం మద్రాసువెళ్ళింది. ఉన్న కాసేపు నిర్మల హృదయ భవనం లోని పిల్లలతోను, అనాథ వృద్ధులు బాలికలతోను గడిపివెళ్ళింది. ఈ పారి ఆమెను కలుసుకొన్నది ఐవాళా ఈ విలేఖరి ఒక్కడే! పత్రికల వార్తల గూర్చికాదు, ఊళ్ళోని పెద్దలుకూడా ఎవరూ ఆమెను కలుసుకోడానికి వెళ్ళినట్లులేదు.

"ఈ అనాథాశ్రమానికి, ఒక్కడి పిల్లల కు కేరోడు వాలోటుగా ఉండండి" అని కోరిందామె. ఆ కోరిక తీర్చలేను ఒక్కరైనా కోరిందికాదు; ప్రతి నెల్లూరీయుడ్నీ, బాధా వర్షంవంలోనం వరితపించే ప్రతి సహృదయుడ్నీ కోరిన కోర్కె.

### జి. కాం. అధ్యక్షుడు

జిల్లా ఇందిరా కాంగ్రెస్ అధ్యక్షుడుగా శ్రీ నేదూరు రామచంద్రారెడ్డి ఎన్నికైనారు. 18తేది రెవెన్యూమంత్రి శ్రీ జనార్దన రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో రామచంద్రారెడ్డి పేరును శాసనసభ్యుడు శ్రీ వి. సుందరరామయ్య ప్రతిపాదించగా, శ్రీ ఆర్. దేవదానం బలపరచారు. పాత కన్వీనరు శ్రీ సి. వి. శేషారెడ్డి కొత్త అధ్యక్షునికి పూలమాలవేసి, అభినందన ప్రసంగం చేశారు. ఎం.ఎల్.ఎ. శ్రీ కె.వి. సుబ్బారెడ్డి, శ్రీదాసుకూడా మాట్లాడారు. శ్రీ రామచంద్రారెడ్డి తన ఎన్నిక విషయం లోను ఐక్యత కొనసాగించవలసిన అవసరాన్ని తెలియచేశారు. గతమనే అనుకోవాలి! తన మీద మంత్రి రెండు బాధ్యతలుమోపారని, ఒక్కరైతే చాలదని రామచంద్రారెడ్డి అన్నారు.

శ్రీ జనార్దనరెడ్డి ఉపన్యాసం ఉన్నతంగా, ఉదాత్తంగావుంది. పార్టీలో అందరిని కలుపుకొని సమైక్యంగా పనిచేయాలని చెప్తూ, టి. వ. మీటింగులో, కోట సర్పంచ్‌ల సమావేశంలో శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి తన పట్ల అమర్యాదకరంగా వ్యవహరించిన తీరును విమర్శించి, అయినా శ్రీనివాసులురెడ్డిపట్ల తనకు ద్వేషభావంలేదని, ఆయన్ను కలుపుకొని పని చేయడం తన అభిమతమని వెల్లడించారు. అధ్యక్ష ఎన్నిక కోసం అత్యవసరంగా పిలిచిన సమావేశంకాబట్టి బహుశ నిమిషాల్లో పూర్తి అయిపోయింది. కాంగ్రెసుపార్టీ సమావేశాలంటే ఇటీవలి సంవత్సరాల్లో ఇంత సగరా, పేలలేదా?

ఇంతవరకు కన్వీనరుగా వుండిన శ్రీ సి. వి. శేషారెడ్డి బాగా పనిచేశారు. ముఖ్యంగా ఇందిరాగాంధీ అరెస్టు సమయంలో, అంతకుముందు 'సేవ్ డెమొక్రసీ' కార్యక్రమంలో నెల్లూరులో ఇందిరా కాంగ్రెస్ బలంగా వున్నదనిపించారు. రాజకీయంగా 'కర్మ క్షత' వున్నవారు; పేదకూడా ఆ గాంధీ మార్గానికి, ఈ గాంధీ మాటకు అనుగుణమైంది.

రామచంద్రారెడ్డి రాజకీయాల్లో ఆరితేరినవారు. గంభీరస్వరంతోకూడా అనర్గళంగా మాట్లాడగలిగినవారు సమితి అధ్యక్షుడుగా, శాసనసభ్యుడుగా అనుభవం వున్నవారు. మొన్నటి ఎన్నికలలో జనార్దనరెడ్డికి తోడుగా రాత్రి బవళ్ళు జిల్లా అంతా తిరిగినవారు. రేపు పంచాయతీ ఎన్నికల్లో ఇందిరాకాంగ్రెసు ఈయన అధ్యక్షతక్రింద పాల్గొనబోతుంది. సాధారణ ఎన్నికలతర్వాత జనార్దనరెడ్డి మంత్రి అయ్యారు. పంచాయతీ ఎన్నికల తర్వాత ఈయనా ఏమైనా కాబోతారేమో చూద్దాం!

### జనతా అధ్యక్షుడు

జిల్లా జనతా అధ్యక్షుడుగా శ్రీ ఆనం భక్తవత్సలరెడ్డి ఎన్నికయ్యారు ఈఎన్నిక కూడా 18 తేదినే. ఏకగ్రీవంగా జరిగింది.

'ఎన్నికలా యుద్ధముల నాటియురేగిన'

—తరువాయి 6 ఎ పేజీలో

# పెండ్లిండ్లు

### విజయకుమార్ - ఉమ

గ్రామం పుస్తంత వరకు జ్ఞాన కరంచుండే కార్యక్రమాలను చేసిన, కలివెలిపాళెం సర్పంచ్, నిష్కళంక దేశభక్తిగా వ్యవసాయంగానికి దూరంగావాలనే ఆలోచన కలిగిన కాంగ్రెసువాదు; తమ్ముడు తనవాడైనా ధర్మం తప్పని పెద్దమనిషి, నిశ్చితమైన అభిప్రాయాలు కల్గిన రాజకీయ అధ్యయనశీలి శ్రీ పోతల వెంకటకృష్ణారెడ్డి తనయుడు, డాక్టరు డిగ్రీకి దగ్గరగావున్న మృదుస్వభావి విజయకుమార్‌రెడ్డి!—

ధాన్యం వ్యాపారి అవాల్నా, కృషి పండితుడనాల్నా, ఏమన్నా కాలాన్ని వృథాపుచ్చని కోవూరువాసి. సంస్కారి శ్రీ యల్లసిరి నారాయణరెడ్డి కుమార్తె ఉమకు — 9 తేది ఉదయం కస్తూరిదేవి విద్యాలయంలో వివాహం జరిగింది. నారాయణరెడ్డిగారు మంచి అల్లుణ్ణి, వియ్యంకుణ్ణి పొందారు!

### హరిశ్చంద్రారెడ్డి కుమారుడు

జిల్లా గ్రంథాలయ సంస్థ అధ్యక్షుడు, నెల్లూరు భూమి అభివృద్ధి బ్యాంకు మాజీ అధ్యక్షుడు, ఏ బాధ్యతను స్వీకరించినా దానిపై తనదైన శాశ్వతముద్రను వేసే దక్షుడు, రాజకీయ అజ్ఞాతవాసి, అశేష స్నేహసంపన్నుడు శ్రీ వాగారెడ్డి హరిశ్చంద్రారెడ్డి కుమారుడు వెంకటసుబ్బారెడ్డికి; కాళహస్తి తాలూకా బిల్లకూరు, శ్రీ కావులూరు శ్రీరాములురెడ్డి కుమార్తె వసుమతికి 15 తేది కస్తూరిదేవి విద్యాలయంలో పరిణయం జరిగింది.

### రెడ్డి అండ్ రెడ్డి

కాల్‌గ్యాస్‌తో ఒకరెడ్డి, ఏర్‌కండిషన్లు రెఫ్రిజిరేటర్లతో వరొకరెడ్డి, వెరసి రెడ్డి అండ్ రెడ్డి అయిన వ్యాపార ధురీణుడు, వ్యాపారంలో కడా ప్రవమాణాన పాటించాయి వీరదు, మంచి - చేత ఒకటే అయిన అద్భుతమైన మనిషి శ్రీ ఎస్. వరదారెడ్డి తనయ సరస్వతికి తన బావ మరది కుమారుడు సెంట్రల్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టరు మల్లికార్జునకు 18 తేది ఉదయం కస్తూరిదేవిలో పెండ్లి జరిగింది. పెండ్లిపత్రిక మొదలు, పెండ్లి విస్తర్ల వరకు వరదారెడ్డి ప్రత్యేక ప్రతిబింబించింది. అంతేకాదు, అనంతమైన అభిమాన సమ్మర్దం, వరదారెడ్డి స్నేహశీలాన్ని చాటింది.

### పి డబ్ల్యు. డి. పెండ్లి

నెల్లూరు ఇరిగేషన్ శాఖ ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు అందరితో సత్సంబంధాలు నెరపే శ్రీ బి మునిరెడ్డి, తన తనయ లక్ష్మీదేవిని (ఎం. ఎ.); మైపాడు సంపన్న కుటుంబీకుడు, శాంతస్వభావి శ్రీ తిక్కవరపు సుబ్బరామరెడ్డి తనయుడు, హైదరాబాదు 'బెల్'లో రిసెర్చి ఇంజనీరుగా వున్న బాబురెడ్డికి 9 తేది టవున్ హాలులో వివాహం జరిపారు.

దర్గాలో, సైటాలో, సంస్కారంలో వొప్పినది లక్ష్మి—బాబురెడ్డి జంట

### మంగళ డాక్టర్లు

సుపరిచితుడైన పాతడాక్టరు శ్రీ ఎస్. వి. విశ్వనాథం పుత్రుడు, మెడికల్ రెప్రజెంటేటివ్ సుబ్బారావుకు; న్యూఢిల్లీ లా అండ్ ఆర్డరు మంత్రిత్వ శాఖ ఉద్యోగి శ్రీ సీతారాం చెల్లెలు, మద్రాసులో ఎల్ ఐ. సి. ఉద్యోగంలో వున్న గీతకు 9 తేది పాండురంగ అన్నదాన సమాజంలో పాణిగ్రహణం జరిగింది.

*

జగమెరిగిన బుచ్చిరెడ్డిపాళెం డాక్టరు శ్రీ వి ఆంజనేయులు కుమారుడు డాక్టర్ ఆర్.ఎల్.

—తరువాయి 6 ఎ పేజీలో


మార్చి 2 తేది విడుదల




తుమ్మగుంట, శ్రీ స్వామి అయ్యప్ప ఆలయమున

5-3-79 తేది నూతనముగా మహాగణపతి, స్వామి అయ్యప్ప విగ్రహప్రతిష్ఠ, యంత్రప్రతిష్ఠ, మహాకుంభాభిషేక మహోత్సవము జరుగును. ఎల్లరువిచ్చేయప్రార్థన. బస్‌రూటు: నెల్లూరు-రామతీర్థం.

ఆలయ పాలకవర్గము - భక్తబృందము.

Suvega

సువేగా మొపెడ్

(సేల్స్ అండ్ సర్వీస్)

—నెల్లూరు జిల్లాకు అనుమతి పొంది విక్రేతలు—

ఉషా స్కూటర్ స్పేర్స్

టౌన్‌హాల్ ఎదుట - నెల్లూరు.

గమనిక : మా షోరూం త్వరలో ప్రారంభించబడును.

**Wanted** Candidates for the post of Development Officers

Enthusiastic Candidates with decent background, education and Experience are required.
Attractive Salary with Commission on sales.
Apply immediately to—

M/s. Jayaprada Finance Syndicate
Opp. V. R. College grounds
TRUNK ROAD, - NELLORE

# రాముడు, రావణుడూ లేని రావణుడే రాముడైతే?

సీతనపహరించడానికి రావణుడు చేయాల్సిన ప్రయత్నాలన్నీ చేసి విసుగెత్తి విరక్తిచెందిన సమయంలో మండోదరి ఒక సలహా ఇస్తుంది. ఆ సలహా ప్రకారం రావణుడు రాముని వేషంలో సీత దగ్గరకు పోతాడు. అయితే ఆ వేషంలో పరుల భార్యను కామదృష్టితో చూడటానికి మనస్కరించక వెనుదిరిగి వస్తాడు — రామాయణంలో ఒక పిట్ట కథ ఇది.

ఈ కథ ఆధారంగా దాసరి నారాయణరావు రావణుడే రాముడైతే చిత్రం నిర్మించాడు, —కాదు నిర్మించామనుకొన్నాడు!

నాగులు సినిమావాళ్ళ దగ్గర క్లాపులు కొట్టేవాడు. అల్లరి చిల్లరి మాటలు చెప్పే వాడు; రౌడీ. మురళి విద్యావంతుడైన నిరుద్యోగి. ఉద్యోగాన్వేషణలో విసిగి ప్రాణం తీసుకోబోతే, నాగులు రక్షించి తనతో తీసుకు వెళ్తాడు. నాగులు ఇంటి దగ్గర రెండు టీకొట్లు వుంటాయి. వాటిలో బొమ్మల్లాంటి ఇద్దరమ్మాయిలు వుంటారు. వారిలో తాయారుపై నాగులుకు ప్రేమ. నాగులు ఒకసారి జైలుకు పోయివున్న సమయంలో తాయారు మురళి దొస్తాన్ చేస్తారు. జైలునుంచి తిరిగి వచ్చిన నాగులు కంట అది పడుతుంది. ఉగ్రుడై మురళిని బయటకు గెంటుతాడు. తాయారుని కొట్టబోతాడు సినిమా నాకు ప్రేమలేదు పొమ్మని తాయారు నాగులును తిరస్కరిస్తుంది. ఈలోగా మురళి ఎప్పుడో పోగొట్టుకొన్న ఆస్తి తిరిగి వచ్చి ఐశ్వర్యవంతుడవుతాడు. నాగులుకు శత్రువైన మరొక రౌడీ మాయమాటలవల్ల తాయారుపై ద్వేషం పెంచుకొని, తిరస్కరిస్తాడు. ఈలోగా మురళి అమ్మ నాగులు తన పెద్దకొడుకని తెలుసుకొంటుంది. తమ ఆస్తి కాజేసిన వారిని చంపి నాగులు జైలుకుపోతాడు-ఇదీ కథ.

ఈ కథలో రావణుడులేడు. రాముడు అంతకంటే లేడు. చిత్రం మొదటినుంచి కొనదాకా ప్రేక్షకులను ఏడ్పించుకొని తినే నాగులుపాత్రలో రావణుణ్ణి, రాముణ్ణి చూపబోయినట్టుంది దర్శకుడు. అయితే నాగులుపాత్రలో మనకు రోడ్ సైడ్ రోమియోతప్ప రావణుడూ కన్పించడు; రాముడూ అగపడడు.

చిత్రం ముప్పాతికభాగం మురనష్టపు ముష్టియుద్ధాలు, కొటిగాంకులతో నిండిపోయింది. ప్రతి సన్నివేశంలోను దర్శకుని అసమర్థత కొట్టొచ్చినట్టు కన్పించింది. రెండు టీకొట్ల అమ్మాయిలు వ్యాపారంకోసం జుట్లుజుట్లు ముడివేసుకునే సన్నివేశాలు, నాగులు రౌడీలతో యుద్ధాలు చేసే సన్నివేశాలు, టీకొట్టమ్మాయి 'లత' (పేరు గుర్తురావడంలేదు) నాగేశ్వరరావు ప్రేమకోసం ప్రాకులాడే సన్నివేశాలు దర్శకుని చేతకానితనానికి దక్కలేకారాకాజాలు. ఏ సన్నివేశాన్ని, సంఘటనను ప్రత్యేకంగా వివరించి వ్రాయనవసరం లేదు. అన్నీ చరవచెత్తగా, రోతగా, బూతుగా వున్నాయి.

ఆర్ ఏటీనటులు- అందరిలోనూ 'అతి' కన్పించింది. నాగేశ్వరరావు రౌడీవేషంలో, పేలవంగా నటించాడు. ఆతను రౌడీలతో

**ప్రసాద్**

పటాపట్ యుద్ధాలుచేస్తుంటే అమ్మాయిల గుంపులోదూరి చిందులు వేసినట్టు వుంది. కన్నెర్రచేసి బెదిరిస్తుంటే, వ్యజయికలహంలో పెళ్ళాన్ని దబాయించినట్టు వుంది. రౌద్రంగా మాట్లాడుతుంటే బావామరదళ్ళు పరాచికాలాడినట్టు వుంది. జయచిత్ర, లత నటన ముఖం మొత్తేటట్టువుంది. అల్లు రామలింగయ్యను ఒద్దం కోతిలాగా తయారుచేశారు. మురళీమోహన్ నవ్వరా, ఏడ్పరా, ఏడ్పవస్తే వున్నాడు.

సంగీతం ప్రేక్షకుల చెవులు చిల్లులు పొడిచింది. అది సంగీతంకాదు. రాక్షస గీతం. మాటలుకూడా ప్రేక్షకుల ప్రాణాలు తోడేసివాయి. పోల్మాత్రంమీద మన దర్శకుల, నిర్మాతల దౌర్భాగ్యస్థితిని దివాలాకోరుతనాన్ని ఈ చిత్రం తెలియచేస్తుంది.

దాసరి నారాయణరావు మేమూల్లో పేరు వేసుకొంటాడు. ఆయన సినిమాలు మాత్రం పాతాళంలోకి దిగజారిపోయినట్టు నీచంగా, హీనంగా వుంటున్నాయి. అందుకు ఈ 'రావణుడే రాముడయితే' దక్కటి నిదర్శనం. ★

# రాముకారియత్ ఇక లేడు!

ప్రముఖ మలయాళ చలనచిత్ర దర్శకుడు రాము కారియత్ ఈనెల 10 తేదీ హఠాత్తుగా వచ్చిన గుండెపోటువల్ల మరణించాడు. మలయాళ చిత్రసీమేగాక దక్షిణ భారత చలనచిత్రరంగంకూడా ఒక ఉత్తమ దర్శకుణ్ణి కోల్పోయింది.

జాతీయస్థాయిలో ఏటేటా ఉత్తమ చిత్రాలకిచ్చే బహుమతులు అలవాటుగా ఉత్తరభారతదేశ చిత్రాలకే దక్కుతుండేవి. అయితే రాముకారియత్ తీసిన 'చెమ్మీన్' చిత్రం 1965 లో జాతీయస్థాయి ఉత్తమ చిత్రం అవార్డుపొంది దక్షిణ భారత దేశానికి ఖ్యాతి సంపాదించిపెట్టింది.

ప్రకృతి అందాలను సజీవంగా చిత్రీకరించడంలో ఆయన ఎనలేని శ్రద్ధ చూపేవాడు. అన్నిటికన్నా సహజత్వానికి ప్రాధాన్యం ఇచ్చేవాడు. ఆయనచిత్రాలు కళాత్మకమైనవి అయినా వ్యాపార చిత్రాలతో సమానంగా ఆయనచిత్రాలు ప్రేక్షకుల ఆదరణ పొందేవి. అన్ని తరగతుల ప్రేక్షకులను ఆకట్టుకొనే కళాహృదయం ఆయనది.

**సినిమా**

27 సంవత్సరాల చలనచిత్ర జీవితంలో రాముకారియత్ 20 చిత్రాలు మాత్రమే నిర్మించాడు. వీటిలో చెమ్మీన్. ద్వీప చిత్రాలు పెక్కు అంతర్జాతీయ చలనచిత్రోత్సవాలలో ప్రదర్శింపబడి, ప్రశంసలు పొందాయి.

ఆయన చివరి చిత్రం 'కొండగాలి'.

—కొరవ 10 పేజీలో


మొదటి బిడ్డ కోసం అవసర పడవద్దు

రెండవ బిడ్డ అప్పుడే వద్దు

కాబోయే తండ్రులు, తల్లులకు మంచి సలహా

మూడవ బిడ్డ ఎప్పుడూ వద్దు

సరయిన సలహాలు, సాధనాలు సమకూర్చేందుకు వీరు సిద్ధంగా ఉన్నారు. మీ సమీపంలోని కుటుంబ నియంత్రణ కేంద్రము, ప్రాథమిక ఆరోగ్య కేంద్రము, గ్రామ స్వాస్థ్య సహాయకులు.

ఈవేళే వారిని కలుసుకోండి

davp. 78/497

రుచికి! శుచికి!

అప్సర స్వీట్స్

(కారకాస్ సెంటర్)

పెద్దబజారు—నెల్లూరు.

వివాహాది శుభకార్యములకు అన్నిరకాల తీపు మరియు కారపు వస్తువులు ఆర్డర్‌పై మీకు నచ్చిన విధంగా తయారుచేసి సకాలములో అందివ్వగలము

ఒకసారి విచ్చేయండి.

## (జిల్లాపరిషత్-నెల్లూరు ఉద్యోగముల ప్రకటన 2 వ పేజీ కొరవ)

## అనుబంధం

| వరుస నెం. | ఉద్యోగము పేరు | జీతము స్కేలు | వయస్సు | ఇప్పడున్న ఇకరాబోవు ఖాళీలు మొత్తము | తాత్కాలికముగా పనిచేయువారు | ఎస్.ఎస్.సి | ఎస్. టి. | రిజర్వుడు ఖాళీలు బి. సి. తెగలు ఎ. | బి. | సి. | డి. | ఒ. సి. | నిర్ధారిత అర్హతలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| 1. | తెలుగు పండితులు గ్రేడు-2 | 290-11-400 -15-520 | 18 సంవత్సరములు పైన 55 సంవత్సరముల లోపల | 14 | — | 8 | 5 | — | — | — | — | 1 | ఆంధ్ర విశ్వవిద్యాలయ భాషాప్రవీణ లేక శ్రీ వెంకటేశ్వరవిద్యాలయ తెలుగువిద్వాన్ లేక ఉస్మానియా విశ్వవిద్యాలయ బి. ఓ. యల్. లేక తెలుగు ఆప్షనల్ సబ్జక్టుగా కలిగిన బి. ఎ. మరియు పండిట్ ట్రైనింగు లేక బి. ఇ. డి. లేక బి. టి. లేక సెకండరి గ్రేడ్ ట్రైనింగ్, లేక హాయ్యర్ ఎలిమెంటరీ గ్రేడ్ ట్రైనింగ్. |
| 2. | హింది పండితులు గ్రేడు-2 | 290-11-400 -15-520 | డిటో | 9 | — | 7 | 2 | — | — | — | — | — | దక్షిణ భారత హింది ప్రచార సభ మద్రాసు వారి రాష్ట్ర భాషా విశారద, లేక సాహిత్యరత్న విశారద విద్యాపీఠ దేవ నగర్‌వారి లేక హింది ప్రచారక్ సభ హైదరాబాదువారి భూషణ్ లేక ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వముచేగుర్తించబడిన ఇతర అర్హతలు హింది స్పెషల్‌సబ్జక్టుగా కలిగి బి ఎ. మరియు దక్షిణ భారత హింది ప్రచారసభ, మద్రాసువారి ప్రచారక్ ట్రైనింగ్, హైదరాబాదు హింది ప్రచార సభవారి హింది శిక్షా ట్రైనింగ్ లేక బి. ఇ. డి. లేక హింది పండిత్య ట్రైనింగ్ సర్టిఫికేట్ లేక సెకండరీగ్రేడ్, లేక హాయ్యరు ఎలిమెంటరి గ్రేడు ట్రైనింగ్, |
| 3. | సంస్కృత పండితులు గ్రేడు-2 | 290-11-400 -15-520 | డిటో | 1 | — | 1 | — | — | — | — | — | — | ఆంధ్రప్రదేశ్ లోని ఏ విశ్వవిద్యాలయం నందైనను సంస్కృతము ఓరియంటల్ పరీక్ష లేక ఏ విశ్వవిద్యాలయము నందైనను సంస్కృత పట్టపరీక్ష గ్రాడ్యుయేట్ డిగ్రి మరియు పండిట్ ట్రైనింగ్ లేక బి. ఇ. డి. లేక బి. టి. లేక సెకండరి గ్రేడు ట్రైనింగ్ లేక హాయ్యర్ ఎలిమెంటరీ గ్రేడు ట్రైనింగు. |
| 4. | ఉర్దూ పండితులు గ్రేడు-2 | 290-11-400-15-520 | డిటో | 1 | — | 1 | — | — | — | — | — | — | ఆంధ్రప్రదేశ్ విశ్వవిద్యాలయము యొక్క లేక గుర్తించబడిన ఇతర విశ్వవిద్యాలయము యొక్క ఉర్దూ పట్టపరీక్ష గ్రాడ్యుయేట్ డిగ్రీ లేక గుర్తింపబడిన ఓరియంటల్ ఫైనల్ పరీక్ష సర్టిఫికేట్ మరియు మన్షి ట్రైనింగ్ లేక పండిట్ ట్రైనింగ్ లేక బి. ఇ. డి. లేక సెకండరి లేక హాయ్యర్ గ్రేడ్ ట్రైనింగ్. |
| 5. | సెకండరీగ్రేడు ఉపాధ్యాయులు 'తెలుగు' | 250-10-430 | డిటో | 26 | — | 12 | 14 | — | — | — | — | — | ఎస్. ఎస్. యల్. సి లేక ఎస్. ఎస్. సి. మరియు సెకండరీగ్రేడు ట్రైనింగు లేక సీనియర్ బేసిక్ టీచర్సు ట్రైనింగు. |
| 6. | హాయ్యర్ గ్రేడు ఉపాధ్యాయులు 'తెలుగు' | 180-9-270-10-350 | డిటో | 3 | — | 2 | 1 | — | — | — | — | — | 8 వ స్టాండర్డు, మరియు హాయ్యర్‌గ్రేడు టీచర్సు ట్రైనింగు. |
| 7. | సెకండరీగ్రేడు ఉర్దూ ఉపాధ్యాయులు | 250-10-430 | డిటో | 9 | — | 3 | 1 | 1 | — | — | 1 | 3 | ఎస్. ఎస్. ఎల్. సి. (ఉర్దూ) లేక ఎస్. ఎస్. సి. (ఉర్దూ) మరియు సెకండరి గ్రేడు ట్రైనింగ్ లేక సీనియరు బేసిక్ టీచర్సు ట్రైనింగ్ సర్టిఫికేట్. |
| 8 | హాయ్యర్‌గ్రేడు ఉర్దూ ఉపాధ్యాయులు | 180-9-270-10-350 | డిటో | 3 | — | 1 | 1 | — | — | — | — | 1 | 8 వ స్టాండర్డు (ఉర్దూ) మరియు హాయ్యర్ గ్రేడు టీచర్సు ట్రైనింగు. |
| 9. | పి. ఇ. టి. టీచర్లు గ్రేడు-2 | 250-10-430 | డిటో | 6 | — | 1 | 1 | 1 | — | — | 1 | 2 | ఎస్. ఎస్. యల్. సి. లేక హెచ్. ఎస్. సి. ఆఫ్ హైదరాబాదు, గుర్తించబడిన విశ్వవిద్యాలయము యొక్క ఇంటర్మీడియట్ పరీక్ష లేక గుర్తించబడిన విశ్వవిద్యాలయ ప్రీయూనివర్సిటీ పరీక్షన్ 12 వ క్లాసు పరీక్ష లేక సెకండరీగ్రేడు లేక సీనియర్ బేసిక్ గ్రేడు టీచర్సు ట్రెయినింగు సర్టిఫికేటు ఆంధ్రప్రదేశ్, మద్రాసు ప్రభుత్వ |

-కొరవ 12వ పేజీలో

(జిల్లాపరిషత్-నెల్లూరు ఉద్యోగముల ప్రకటన 11 వ పేజి కొరవ)

## అనుబంధం

| వరుస నెం. | ఉద్యోగము పేరు | జీతము స్కేలు | వయస్సు | ఇప్పుడున్న ఏర్పడబోవు ఖాళీల మొత్తము | తాత్కాలికముగా పనిచేయువారు | ఎస్.ఎస్.సి | ఎస్.టి. | రిజర్వుడు ఖాళీలు బి.సి. తెగలు ఎ. | బి. | సి. | డి. | ఒ.సి. | విద్యాదితర అర్హతలు |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2 | 3 | 4 | 5 | 6 | 7 | 8 | 9 | 10 | 11 | 12 | 13 | 14 |
| | | | | | | | | | | | | | వారి హయ్యర్ గ్రేడు ఫిజికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికేటు, మద్రాసు ప్రభుత్వము వారి హయ్యర్ గ్రేడు ఫిజికల్ ఎడ్యుకేషన్ సర్టిఫికేటు, మద్రాసు సంయుక్త స్టేటు గవర్నమెంటువారు మాజీ సైనికులకు తగ్గింపు కోర్సులో శిక్షణ పొందినట్లు వారి ఇచ్చిన హయ్యరుగ్రేడు ఫిజికల్ ఎడ్యుకేషన్ టీచర్సు సర్టిఫికేటు లేక మద్రాసు సంయుక్తరాష్ట్రము 1938 వ సంవత్సరమునకు ముందు ఫిజికల్ ట్రైనింగులో టీచర్సు సర్టిఫికేటు పురుషులకు ఎడ్యుకేషనల్ టీచర్సు సర్టిఫికేటు లోయరు గ్రేడు లేక 1927 నకు ముందు మద్రాసు సంయుక్త రాష్ట్రము ఇచ్చిన జిమ్నాస్టిక్ టీచర్సు సర్టిఫికేటు లేక ఫిజికల్ ఎడ్యుకేషన్‌లో మద్రాసు గవర్నమెంటు డిప్లొమా 'స్త్రీలు'. |
| 10. | మెడికల్ ఆఫీసర్లు ఆయుర్వేదిక్ 'ఎ క్లాస్' | 480-20-650-25-890 | 18 సంవత్సరముల పైన 35 సంవత్సరములలోపల | 1 | — | 1 | — | — | — | — | — | — | యల్. ఐ. యమ్., జి. సి. ఐ. యం. లేక 'ఎ' క్లాసు రిజిస్ట్రేషను సర్టిఫికేటు పొంది యుండవలయును. |
| 11. | కాంపౌండర్లు అలోపతిక్ గ్రేడు-2 | 290-11-400-15-520 | 18 సంవత్సరముల పైన 30 సంవత్సరములలోపల | 2 | 2 | 1 | — | — | — | — | — | 1 | ఎస్. ఎస్. యల్. సి. లేక దానితో సమానమగు అర్హతలు, మరియు ఫార్మసీ డిప్లొమా పొందియుండవలయును. |
| 12. | కాంపౌండర్లు ఆయుర్వేదము | 240-10-420 | డిటో | 4 | — | 1 | 1 | — | — | — | — | 2 | 8 వ తరగతి ఉత్తీర్ణులై గవర్నమెంటు ఆయుర్వేదిక కాంపౌండర్ల డిప్లొమాపొంది యుండవలయును. |
| 13. | రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్లు (యూనాని) | 200 ఫిక్సుడ్‌పబ్బిడి | 18 సంవత్సరములపైన 27 సంవత్సరములలోపల | 1 | — | — | — | — | — | — | — | 1 | యునాని 'ఎ' క్లాసు లేక 'బి' క్లాసు రిజిస్ట్రేషను సర్టిఫికేటు పొందియుండవలయును. |
| 14. | రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ ఆయుర్వేదము | 200 ఫిక్సుడ్‌పబ్బిడి | డిటో | 4 | — | — | 1 | — | 1 | — | — | 2 | ఎల్. ఐ. యం. లేక జి. సి. ఐ. యం. లేక బి. ఎ. యం. యస్., లేక 'ఎ' క్లాసు రిజిష్టరు సర్టిఫికేటు పొంది యుండవలయును. |
| 15. | మెటర్నటి అసిస్టెంట్లు (స్త్రీలమాత్రమే) | 120 ఫిక్సుడ్‌పబ్బిడి | 21 సం. పైన 40 సం. లోపల | 12 | — | 1 | 1 | — | 1 | 1 | 1 | 7 | గవర్నమెంటు మంత్రసానుల డిప్లొమా మరియు ఆంధ్ర నర్సుల మంత్రసానుల కౌన్సిల్ రిజిస్ట్రేషను పొందియుండవలయును. |

వై. వి. కుమార్
కార్యదర్శి
జిల్లా పరిషత్తు - నెల్లూరు.

టి. గోపాలరావు
కలెక్టరు మరియు స్పెషల్ ఆఫీసరు.
జిల్లా పరిషత్తు - నెల్లూరు.


YUSUFF DRESSES

యూసఫ్ డ్రెస్సెస్

19 జలగం వెంగళరావు బిల్డింగ్సు


ట్రంకురోడ్డు - నెల్లూరు.

ఫోను: 1896

పలువిధములైన రెడీమేడ్ దుస్తులు, గౌనులు, మాక్సీలు, మినీఫ్రాక్స్, ష్టైడ్ లాగా, బాబా సూట్సు, మైలేడి బ్రాసియర్స్, లంగాలు, బనియనులు, స్కూల్ యూనిఫారములు సరికొత్తరకములు ఆధునాతన డిజైనులలో వివిధ వయస్సులలోనివారికి అందుబాటులో లభించును. లేడీస్ లంగీలు, మైలేడి బ్రాసియర్స్ మా ప్రత్యేకత. హోల్ సేల్ ధరలకు లభించును.

మీ శ్రీమతి శ్రమ తగ్గించండి
ఇంటిల్లపాది ఆనందించండి!
మావద్ద వలసరుకులన్నియు
శుభ్రపరచి పాలిథీన్
కవరులలో లభించును.
మేలురకం 'సుద్దాస్'
పలావు బియ్యం
అమ్మబడును.
నాణ్యమైన సరకులు, ఖచ్చితమైన
తూకము సరసమైన ధరలు.
వి. నాగరాజం సన్స్ & కో
ప్రొవిజన్స్ స్టోర్సు
18/90 బారకాసు - నెల్లూరు,
ఫోను: 1675

టెక్స్‌మో
18 : 325



మోటార్లు, పంపులు
మోనోబ్లాకులు—
పిస్టన్ పంపులు
వగయిరాలకు—
నెల్లూరు జిల్లా డిస్ట్రిబ్యూటర్లు—
ఫోను 1895
జయలక్ష్మి ట్రేడర్స్
TEXMO
(కో ఆపరేటివ్ బ్యాంకుకు దక్షిణం)
గాంధినగర్ - నెల్లూరు


Edited, Printed & Published by N. Sree Ramamurthy at the Zamin Ryot Press, 170, Tipparajuvari Street, Nellore-(A.P.)